నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT
సిద్దిపేట
బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023
SIDDIPET




ఐటీ టవర్లు, డజన్ కాలుష్య రహిత పరిశ్రమలు తెస్తా..

నిర్వాసిత గ్రామాల ప్రజల త్యాగం మరువలేనిది..

వారికి మంచిచేయాలని నా మనసులో ఉన్నది.. తప్పక చేస్తా

- రాష్ట్రం సాధించేందుకు బలాన్నిచ్చిన గడ్డ సిద్దిపేట
- గజ్వేల్ నా గౌరవాన్ని పెంచి, ఈ స్థాయికి తెచ్చింది..
- తాగు, సాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలిగించుకున్నాం..
- మండుటెండల్లో చెరువులు మత్తళ్లు దుంకుతున్నాయి..
- గజ్వేల్ అభివృద్ధిని ఇతర రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసిపోతున్నారు..
- గజ్వేల్ నియోజకవర్గంలో ఒకే విడతలో దళితబంధు..
- దళితబంధుతో దళిత వాడల్లో దరిద్రాన్ని తొలిగిస్తా..
- మల్లన్నసాగర్‌ను టూరిస్టు స్పాట్ చేసుకుందాం..

- గజ్వేల్ రింగురోడ్డు చూస్తుంటే ఆశ్చర్యమేసింది..
- తెలంగాణ ఆశ, శ్వాసగా బతుకుతున్నా..
- మూడోసారి ఆశీర్వదించాలి..
- గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు

# గజ్వేల్ గడ్డను మరువను

## తెలంగాణను తీర్చిదిద్దేందుకు ఎమ్మెల్యేను చేసిన గడ్డ గజ్వేల్

కొండపోచమ్మ, వర్గల్ లక్ష్మీనర్సింహా స్వామి ఆలయాలను అభివృద్ధి చేసుకుందాం


గజ్వేల్ ప్రజా ఆశీర్వాద సభలో ప్రజలకు అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్, భారీగా హాజరైన ప్రజలు

**ఆనాడు సిద్దిపేట గడ్డ..** ఈనాడు గజ్వేల్ గడ్డ తనకు అండగా నిలిచి ఇంతవాడిని చేసిందని, ఈ గడ్డను మరువలేనని సీఎం కేసీఆర్ అన్నారు. మంగళవారం గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలో అశేష జనాన్ని ఉద్దేశించి సీఎం ప్రసంగించారు. తొమ్మిదిన్నర సంవత్సరాలుగా గజ్వేల్ ప్రాంత అభివృద్ధికి శాయశక్తులా కృషిచేశానని, ఇంకా చేసుకుందామన్నారు. రైలు వస్తదని ఇక్కడి ప్రజలు అనుకోలేదని, తెచ్చుకున్నామన్నారు. గజ్వేల్ నియోజకవర్గంలో ఒకే విడత అన్ని కుటుంబాలకు దళితబంధును అమలు చేసి దళితవాడల నుంచి దరిద్రాన్ని పీకి అవతల పారేద్దామన్నారు. గజ్వేల్ మోడల్ అభివృద్ధిని చూడడానికి ఇతర దేశాలు, ఇతర రాష్ట్రాల వాళ్లు వచ్చి చూసి వెళ్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో సాగు,తాగునీటి సమస్య శాశ్వతంగా తీర్చుకున్నట్లు తెలిపారు. పవిత్రంగా భావించే గోదావరి జలాలు తెచ్చుకుని తాగుతున్నామని, మన పొలాల్లో పారేది గోదావరి జలమే అని సీఎం కేసీఆర్ చెప్పారు. మీ ఆశీర్వాదంతో పదేండ్లుగా తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉన్నానని, మరోసారి దీవించాలని ప్రజలకు సీఎం విజ్ఞప్తి చేశారు.

*-సిద్దిపేట, నవంబర్ 28(నమస్తే తెలంగాణ ప్రతినిధి)*

# సిద్దిపేటే నా కుటుంబం

అభివృద్ధికి మారుపేరు సిద్దిపేట


సిద్దిపేట రోడ్‌షోలో మాట్లాడుతున్న మంత్రి హరీశ్‌రావు

- మీరు చూపిన ప్రేమ.. ఆదరాభిమానాలు వెలకట్టలేనివి
- సిద్దిపేట పేరు లేకుండా ఏ అవార్డు ఉండదు
- కార్యకర్తలు కష్టపడి పనిచేయాలి
- ప్రతిసారి భారీ మెజార్టీ ఇచ్చిన మీకు ఈ జీవితం అంకితం
- సిద్దిపేట రోడ్‌షోలో మంత్రి తన్నీరు హరీశ్‌రావు
- రోడ్ షోకు భారీ ఎత్తున హాజరైన ప్రజలు



**'అభివృద్ధికి మారుపేరు సిద్దిపేట,** సిద్దిపేట పేరు లేకుండా ఏ అవార్డు లేదు' అని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి తన్నీరు హరీశ్ రావు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్‌షోకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ప్రతిసారి మెజార్టీ పెంచుతూ వచ్చిన మీ అందరికీ జీవితం అంకితం చేస్తున్నానని చెప్పారు. నాడు చుక్క నీరు లేని సిద్దిపేటకు నేడు సముద్రాన్ని తల పించే రెండు జలాశయాలు వచ్చాయన్నారు. అభివృద్ధి అంటే ఓర్వ లేక ప్రతిపక్ష నాయకులు ఎన్నో విమర్శలు చేశారని.. వారికి ఓటు తోనే సమాధానం చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులకు ఓటు అడిగే నైతిక హక్కు లేదని విమర్శించారు.

*-సిద్దిపేట అర్బన్, నవంబర్ 28*


సిద్దిపేట రోడ్ షోకు భారీగా హాజరైన జనం